# <u>సరిహద్దు సహకార MOU పై సంతకాలు చేసిన భారత్ మరియు మయన్మార్</u>

మే 10, 2014

భారత్ మరియు మయన్మార్ సరిహద్దు సహకార మెమోరాండమ్ ఆఫ్ అండర్స్టాండింగ్ (MOU) పై సంతకాలు చేశారు. నే పి తావ్ లో మే 9 , 2014 న భారత రాయబారి శ్రీ గౌతమ్ ముఖోపాధ్యాయ్ మరియు మయన్మార్ ఉప రక్షణ మంత్రి మేజర్ జనరల్ క్యావ్ న్యూన్త్ ఈ MOU పై సంతకాలు చేశారు.

భారత్ మరియు మయన్మార్ భద్రత సిబ్బంది ల మధ్య భద్రత సహకారానికి మరియు సమాచార మార్పిడికి కావల్సిన ఫ్రేమ్ వర్క్ ను ఈ MOU కల్పిస్తుంది. అంతర్జాతీయ సరిహద్దు పై మరియు మారీటైమ్ సరిహద్దుపై రెండు దేశాల సైన్యం కూడా సమన్వయము తో పాట్రోల్ చేయడం ఇందులో ఓ ముఖ్యమైన ఏర్పాటు. తిరుగుబాటు వాదము పై పోరు , ఆయుధాల, మానవ మరియు జంతువుల అక్రమ రవాణా వంటి విషయాలలో సమాచారం అందించుకోవాలని ఇరు పక్షాలు అంగీకరించాయి. చట్ట వ్యతిరేకమైన సరిహద్దు కార్యకలాపాలను అపటానికి చర్యలు తీసుకోవాలని కూడా ఇరు పక్షాలు అంగీకరించాయి. ఈ MOU లో రెండు సేన ల మధ్య , డ్రగ్ కంట్రోల్ ఏజెన్సీ ల మధ్య మరియు వైల్డ్ లైఫ్ క్రైమ్ కంట్రోల్ ఏజెన్సీ ల మధ్య సమావేశాల స్థాయి మరియు ఫ్రీక్వెన్సీ ఇవ్వబడివున్నవి.

రెండు దేశాల మధ్య వున్న అంతర్జాతీయ భూ మరియు మారీటైమ్ సరిహద్దుల లోశాంతి , స్థిరత మరియు భద్రత నిలిపి వుంచేందుకు భారత మరియు మయన్మార్ భద్రత సంస్థల మధ్య గట్టి సహకారము ఏర్పడేందుకు ఈ MOU దోహదపడుతుందని ఆశిస్తున్నారు.

న్యూ ఢిల్లీ

మే 10, 2014